ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 192 శుక్రవారం 18-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# కేటీఆర్ పిరికిపంద

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధమన్నాడు.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు

**పరీక్షలకు జుట్టు, రక్తం ఇస్తానని చెప్పి.. తర్వాత మాటమార్చాడు**
**ఆయన చుట్టూ ఉన్నోళ్లంతా గంజాయి బ్యాచే కదా!**
**చీకట్లో రహస్యంగా లోకేశ్‌తో ఎందుకు భేటీ అయ్యారు!?**
**పనితనం తెలుసు కాబట్టే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వట్లేదు**
**కేటీఆర్, హరీశ్, కవితలకు వాళ్ల ఇంట్లోనే విలువ లేదు**
**42 కోటా అమలుకు మా వ్యూహం మాకుంది.. అమలు చేస్తాం**
**మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జూలై 17:** "నేనెప్పుడూ డ్రగ్స్ తీసుకోలేదని, పరీక్షలకు సిద్ధమని కేటీఆర్ సవాల్ విసిరాడు. ఆ తర్వాత పిరికిపందలా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు. నేను స్వయంగా అమరవీరుల స్తూపం దగ్గరికి వెళితే.. రాకుండా పారిపోయాడు. పరీక్షల కోసం రక్తం, జుట్టు ఇస్తానని సవాల్ విసిరి, మాట మార్చి కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నాడు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్ అని, ఆ బ్యాచ్ సవాల్ విసిరితే తాను స్పందించాలా? అని ప్రశ్నించారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని తన అధికారిక నివాసంలో గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. "కేటీఆర్ సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి కేదార్ రకరకాల డ్రగ్స్ ఒకేసారి తీసుకొని దుబాయ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను తెప్పించాం. అసెంబ్లీ సాక్షిగా ఆ నివేదికను బయట పెడతాం. కేటీఆర్ బావమరిది ఫాంహౌసలో గంజాయి, డ్రగ్స్‌తో దొరికాడు. కేటీఆర్ చుట్టూ ఉన్నోళ్లంతా గంజాయి బ్యాచ్‌నే కదా?" అని ప్రశ్నించారు. వాళ్ల మాటలకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అధికారికంగా తాను చర్చల్లో పాల్గొంటే తప్పుబడుతున్న కేటీఆర్..ఆ రాష్ట్ర మంత్రి లోకేశ్‌తో చీకట్లో రహస్యంగా ఎందుకు భేటీ అయ్యారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగినట్టు.. కేటీఆర్ చేసేవన్నీ ఎవరికీ తెలియదను కుంటే ఎలాగని ప్రశ్నించారు. ఆయన హైదరాబాద్‌లో చీకట్లో ఎవరికీ తెలియకుండా లోకేశ్‌ను కలిసిన విషయం అందరికీ తెలుసన్నారు. దాంతో, 'మీరు కూ డా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారా?' అని విలేకరులు ప్రశ్నిం చగా.. ఆ అవసరం తమకు లేదని, వారి భేటీ గురించి బీఆర్ ఎస్ వ్యక్తులే అందరికీ చెబుతున్నారు కదా? అని బదులిచ్చారు.

**కేటీఆర్‌ను నాయకుడిగా ఇంట్లో వాళ్లే ఒప్పుకోవట్లేదు**

కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదని, ఇంట్లో వాళ్లే కేటీఆర్‌ను నాయకుడిగా ఒప్పుకోకపోతే ఇక ప్రజలెలా అంగీకరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని తండ్రి దగ్గరికి వెళ్లి అడగలేని కేటీఆర్.. సవాళ్లు విసరడం విడ్డూరంగా ఉంది. కేటీఆర్ పనితనం తెలుసు కాబట్టే.. ఆయన ఎలాగూ పనికిరాడనే కేసీఆర్ ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు. ఉచిత, పనికిమాలిన సలహాలు ఇవ్వడం, సవాళ్లు విసరడం మానేసి ముందు ఇంటి సమస్యను పరిష్కరించుకోండి. అది సాధ్యం కాకపోతే కనీసం ఇంటికే పరిమితం కండి. అప్పుడు కనీస మర్యాదైనా దక్కుతుంది" అని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీశ్, కవిత తీసేసిన తహసీల్దార్లని, వాళ్లకు ఇంట్లోనే విలువ లేదని, ప్రజలకు ఏం చేస్తారని విమర్శించారు.

**తప్పు చేస్తే శిక్ష తప్పదు.. ఎవరూ తప్పించుకోలేరు**

తప్పు చేస్తే తెల్లారే శిక్ష పడకపోవచ్చని, కానీ, శిక్ష తప్పదని, దాని నుంచి ఎవరూ తప్పించుకోలేరని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను మొదటే అరెస్టు చేయలేదు. దర్యాప్తును కొలిక్కి తీసుకొచ్చిన తర్వాత చివర్లోనే అరెస్టు చేశారు. తెలంగాణలో జరిగిన కుంభకోణాల్లోనూ ఇప్పుడు అలాగే జరుగుతుంది. ఎన్నో సినిమాల్లో చూస్తాం కదా? విలన్ సినిమా చివర్లోనే చనిపోతాడు. అప్పటి వరకూ ఓపిక పట్టాల్సిందే" అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్ రావులపైబీ ఈ ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్, విద్యుత్తు కొనుగోళ్లలో జగదీశ్ రెడ్డిపై విచారణ జరుగుతోందని వివరించారు.

## 38 గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు

**మహిళా సంఘాలకు ప్లేట్లు పంపిణీ చేసిన గవర్నర్, మంత్రులు**



**సిద్దిపేట, జూలై 17**
పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణను కూడా మానవసేవగా పరిగణిస్తారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజల ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 38 గ్రామైక్య మహిళా సంఘాలకు స్టీల్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌తో కలిసి గవర్నర్ పాల్గొన్నారు. భూమిని కలుషితం కాకుండా కాపాడుకోవాలని, ప్లాస్టిక్‌ను నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలందరూ పనిచేయా లని గవర్నర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో మహిళలకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిం చాలనే ఆలోచన ప్రశంసనీయమని మంత్రి ప్రభాకర్‌ను కొనియాడారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడు తూ.. ప్లాస్టిక్ నియంత్రణ కోసం పొన్నం ప్రభాకర్ చేపట్టిన స్టీల్ బ్యాంకు ఉద్యమం చాలా గొప్పద న్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం లోనూ స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసి హుస్నాబాద్‌ను ఆరోగ్య హుస్నాబాద్‌ను తీర్చిదిద్దుతానని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 74 వేల స్టీల్ బ్యాంకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు.

## అడ్డంగా దొరికిన రేవంత్

**బనకచర్ల అంశమే అజెండా అని ఆకాశవాణి రేడియో కూడా చెప్పింది: హరీశ్**



**హైదరాబాద్, జూలై 17**
బనకచర్ల విషయంలో బుకాయించి సీఎం రేవంత్‌రెడ్డి నగ్నంగా దొరికిపోయాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. బనకచర్ల అంశమే అజెండాలో ఉన్నట్లు ఏపీ మంత్రి వెల్లడించడమే కాకుండా.. కేంద్రం పరిధిలోని ఆకాశ వాణి రేడియోలోనూ ప్రసారమైందని చెప్పారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 763 టీఎంసీల నీళ్ల కోసం కొట్లాడుతూ.. 500 టీఎంసీలు చాలనడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీశ్ చిట్‌చాట్ చేశారు. ఏపీతో తన చీకటి బాగోతాన్ని కప్పి పుచ్చుకునేందుకు, బనకచర్ల అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే రేవంత్ కేటీఆర్‌పై విమర్శలకు దిగారన్నారు. డ్రగ్స్, గంజాయి అంటూ మోకాలికి బోడి గుండుకు ముడిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అర్ధరాత్రి ఏపీ మంత్రి లోకేశ్‌ను కేటీఆర్ కలిశారని సీఎం చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు. ఆయనలా దొంగచాటుగా అర్ధరాత్రి కార్లలో తిరిగే అలవాటు మాకు లేదు.

# 'స్థానిక' ఎన్నికల కోసమే రైతు భరోసా

**- ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది? - రైతుల విషయంలో కాంగ్రెస్‌ది మొసలి కన్నీరు**

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శ**



**హైదరాబాద్, జూలై 17:** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కాంగ్రెస్ ప్రభు త్వం రైతుభరోసా నిధులు విడుదల చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్ర రైతాంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చాక 19నెలలు రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు వారి శ్రేయస్సు గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కిసాన్‌మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది? ధరణిని భూభారతిగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరిన్ని సమస్యలు తెచ్చిపెట్టింది. అనేకమంది రైతులు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలిచ్చే పరిస్థితి లేదు. రిటైరైన ఉద్యోగులకు ప్రయోజనాలు అంద డం లేదు" అని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చ్ఱేస లక్ష్యంతో మార్కెటింగ్, రుణ సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. కేంద్రం వైఖరి కారణంగానే యూరియా కొరత ఏర్పడిందంటూ రాష్ట్ర ప్రభుత్వం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. గుజరాత్‌లో రైతు ఉద్యమాలు కేంద్రంగా భారతీయ కిసాన్ సంఘ్ పనిచేసి, బీజేపీ గెలుపునకు మూల స్తంభంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోనూ కిసాన్‌మోర్చా రైతులతో మమే కం కావాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను వివరించాలని పిలుపునిచ్చారు.

**ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్ల భర్తీకి షెడ్యూల్**

రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో యాజమాన్య కోటా సీట్ల భర్తీకి ఉన్నత విద్యామండలి గురువారం షెడ్యూల్ ప్రకటించింది. ఈనెల 19 నుంచి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుండగా.. ఆగస్టు 10 వరకు సీట్ల భర్తీ చేసుకునే అవకాశం కల్పించింది. అర్హత, ఎంపిక విధానానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేశామని మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి కోరారు. మరిన్ని వివరాల కోసం కళాశాలల అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు. కాగా, ప్రైవేటు కాలేజీల్లో 70శాతం సీట్లను ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తుండగా, మిగతా 30శాతం సీట్లను యాజమాన్య కోటా ద్వారా భర్తీ చేస్తారు.

## ఏటేటా తెలంగాణలో ధాన్యం దిగుబడి వృద్ధి

**ఎఫ్‌సీఐ సలహా కమిటీ చైర్‌పర్సన్‌గా డీకే అరుణ బాధ్యతల స్వీకరణ**

**హైదరాబాద్, జూలై 17**



తెలంగాణలో ఏడాదికేడాది ధాన్యం దిగుబడితోపాటు సేకరణ గణనీయంగా పెరుగుతుండటంతో గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సలహా కమిటీ చైర్ పర్సన్ డీకే అరుణ చెప్పారు. బియ్యం నిల్వకు అవసరమైనచోట గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని హాకా భవన్‌లోని ఎఫ్‌సీఐ కార్యాలయంలో గురువారం ఆమె ఎఫ్‌సీఐ సలహా కమిటీ చైర్ పర్సన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించిన అనంత రం డీకే అరుణ మాట్లాడుతూ ఎఫ్‌సీఐలోని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించి సంస్థ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## సీఎం రేవంత్‌కు హైకోర్టులో ఊరట

**ఆయనపై 2016 నాటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టివేత**



**హైదరాబాద్, జూలై 17:**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఆ కేసును హైకోర్టు గురువారం కొట్టేసింది. ఘటనా స్థలంలో రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా లేరని, ఆయనకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్లు వర్తించవని స్పష్టం చేసింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ అనంతరం ఈ తీర్పు వెలువరించింది. తీర్పు ఇచ్చే ముందు.. పిటిషన్‌ను మరో హైకోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించామని ఫిర్యాదుదారు ఎన్ పెద్దిరాజు తరఫు న్యాయవాది చెప్పడంపై జస్టిస్ మౌషమీ భట్టాచార్య అసహనం వ్యక్తం చేశారు. అయితే ఫిర్యాదుదారు ఇప్పటికీ చట్టప్రకారం ఉన్న అవకాశాలను ఉపయోగించు కోవచ్చని, తమ విధి ప్రకారం తీర్పు ప్రకటించామని స్పష్టం చేసింది. ఈ కేసు వివరాల్లోకి వెళ్తే.. నాడు రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మరో వ్యక్తి తనను కులం పేరుతో దూషించారని రాజోల్ ఎస్సీ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎన్ పెద్దిరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోపన్‌పల్లి గ్రామం సర్వే నంబర్ 127లోని సొసైటీకి సంబంధించిన భూమిని ఆక్రమించడంతో పాటు నిర్మాణాలను జేసీబీతో కూల్చేశారంటూ గచ్చిబౌలి పీఎస్‌లో 2016లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ-1గా కొండల్ రెడ్డి, ఏ-2గా ఈ.లక్ష్మయ్య, ఏ-3గా రేవంత్ రెడ్డిని చేర్చారు.

# హరీశ్ వాదనలో పస లేదు

## మహేషకుమార్‌గౌడ్



**హైదరాబాద్, జూలై 17:** "ఢిల్లీలోని జలశక్తి కార్యాలయంలో జరిగిన ఏపీ, తెలంగాణ సీఎంల సమావేశంలో ఏయే అంశాలపై మాట్లాడింది.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ వెల్లడించినా.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పినా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మెదడుకు ఎక్కలేదు. ఆయన ఆరడుగులు పెరిగాడే కానీ.. మెదడును అరంగుళం కూడా పెంచుకోలేదు. అడ్డగోలు వాదనలు, అర్థంలేని తర్కం చేస్తూ తెలంగాణ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నడు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడగానే.. ఏదో ఒకటి మాట్లాడి ఉనికి చాటుకోవాలనే తపనే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆయనకు పట్టింపు లేదు" అంటూ టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ ధ్వజమెత్తారు. హరీశ్ వాదనల్లో పసే లేదని గురువారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి అసెంబ్లీలో చర్చిద్దాం రండి అంటూ సీఎం రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌కు సవాల్ విసిరితే అటునుంచి స్పందన ఏదని ప్రశ్నించారు. ప్రెస్‌మీట్లు పెట్టి కోడిగుడ్డుపై ఈకలు పీకాలని చూస్తే ప్రజలు నమ్మబోరని ఆయన అన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్ ఘనత

**ఢిల్లీలో అవార్డు స్వీకరించిన అధికారులు**

**సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు మొదటి ర్యాంకు**

**హైదరాబాద్ జూలై 17:** స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో 10 లక్షలకుపైగా జనాభా గల నగరాల కేటగిరీలో హైదరాబాద్ జాతీయస్థాయిలో ఆరో ర్యాంకు సాధించింది. సర్వే ప్రారంభించిన తొమ్మిదేళ్లలో ఇంత మెరుగైన ర్యాంకు సాధించడం ఇదే ప్రథమం. వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో భాగ్యనగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ దక్కింది. గతేడాది తొమ్మిదో ర్యాంకు, ఫైవ్ స్టార్ ర్యాంకు రాగా.. ఈ సారి మెరుగైన ర్యాంకు, స్టార్ రేటింగ్ దక్కాయి. గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ మంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా పురపాలక శాఖ కార్యదర్శి కే ఇలంబరిది, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఎంవీ కర్ణన్ అవార్డు అందుకున్నారు. పారిశుధ్య నిర్వహణలో దేశంలోని మొత్తం 58 కంటోన్మెంట్లలో సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు మొదటి ర్యాంకు దక్కింది. పారిశుధ్య నిర్వహణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ పనితీరుకుగాను ప్రత్యేక కేటగిరీ కింద ఈ అవార్డు దక్కింది. దేశంలోనే అత్యంత స్వచ్ఛ నగరంగా అహ్మదాబాద్ నిలిచింది.

## 40మంది విద్యార్థినులకు అస్వస్థత..

**జగిత్యాల జిల్లాలో ఘటన**

**జగిత్యాలరూరల్, జూలై 17:**
జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థినులకు బుధవారం రాత్రి భోజనంలో చికెన్ కర్రీ వడ్డించారు. అందులో కారం, మసాలా ఎక్కువకావడంతో జీర్ణంకాక కడుపు నొప్పి, అజీర్ణ సమస్యలతో విద్యార్థినులు వాంతులు చేసుకున్నట్లు జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ తెలిపారు. ఆయనతోపాటు ఉప వైద్యాధికారి శ్రీనివాస్ హాస్టల్‌లో అస్వస్థతకు గురైన విద్యార్థినులకు వైద్య శిబిరం నిర్వహించి చికిత్స అందించడంతో విద్యార్థినుల ఆరోగ్యం మెరుగుపడింది. మరో ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వారిని జగిత్యాలలోని ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ సత్యప్రసాద్ ఆస్పత్రిలో విద్యార్థినులను పరామర్శించారు.



# పాలకుర్తి క్యాంప్ ఆఫీస్‌లోలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూలై 17**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కార్యక్రమం మొత్తం 158 లబ్ధిదారులకు రూ. 52,35,700 రూ, సహాయం అందజేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పేద అవసరమైన కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం. ప్రతి ఒక్కరికి ప్రభుత్వంతో నేరుగా సహకారం అందించడానికి ఇది గొప్ప వేదికగా నిలుస్తోంది, అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మండలాలవారీగా లబ్ధిదారులకు పంపిణీ చేయబడిన వివరాలు ఇలా ఉన్నాయి పాలకుర్తి మండలం 39 లబ్ధిదారులకు రూ. 13,59 ,500దేవరుప్పుల మండలం 20 లబ్ధిదారులకు రూ. 7,82,000కొడకండ్ల మండలం 19 లబ్ధిదా రులకు రూ. 5,00, 500రాయపర్తి మండలం 38 లబ్ధిదారులకు రూ. 12,04,500పెద్దవంగర మండలం 19 లబ్ధిదారులకు రూ. 6,75,700 తొర్రురు మండలం 17 లబ్ధిదారులకు రూ. 5,23,000 తొర్రురు పట్టణం %-% 6 లబ్ధిదారు లకు రూ. 1,86,000మొత్తం 158 లబ్ధిదారులకు రూ. 52,35,700 సీఎం సహాయనిధి ద్వారా మంజూరైంది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బదిలీలు ప్రమోషన్స్ షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

## జిల్లా కోశాధికారి కొండ నాగ మల్లయ్య

**తొలి సమయం తొర్రూరు జూలై 17**
రాష్ట్రప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ హెడ్మాస్టర్ ,స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం వెంటనే బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను విడుదల చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య డిమాండ్ చేశారు ఈరోజు అనగా 17 -7- 20 25న టీఎస్ యుటిఎఫ్ తొర్రూర్ మండల శాఖ నిర్వహించిన సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమల్లయ్య మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాలు 010 హెడ్ కింద ఇవ్వాలని ,మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు 5571 మంజూరు చేసి బిఈడి ,డి ఈ డి అర్హతలు ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రఫీ, ఉపాధ్యక్షులు చైతన్య, మండల కార్యదర్శి శంకర్ ,మధు, వెంకటయ్య ,మహేష్, మహేందర్, చిత్రాంజలి, శేషు, సమత, సంగీత



ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, సుల్తానా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఫారెస్ట్ గ్రౌండ్‌ను మున్సిపాలిటీకి అప్పగించండి

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. మడత వెంకట్ గౌడ్.



**తొలి సమయం, ఇల్లందు.జులై, 17.**
ఇల్లందు పట్టణంలోని ఫారెస్ట్ గ్రౌండ్‌ను మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టు భవనాల నిర్మాణం కోసం కేటాయించడాన్ని రద్దు చేసి, ఆ స్థలాన్ని క్రీడా మైదానంగా మార్చి ఇల్లందు మున్సిపాలిటీకి అప్పగించాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ గురువారం తెలంగాణ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కు వినతిపత్రం అందజేశారు. ఇల్లందు మున్సిపల్ కోర్టుకు సమీపంలో ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్‌ను గతంలో క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ట్రాక్ వంటి వివిధ క్రీడలలో శిక్షణ కోసం అథ్లెట్లు ఉపయోగి ంచేవారని, దసరా జమ్మి పూజకు సాంప్రదాయకంగా ఉపయోగించే ప్రక్కనే ఉన్న జమ్మి మైదానాన్ని చర్చి నిర్మాణం కోసం సిఎస్ఐ చర్చి నీ నిర్మించారన్నారు. కొత్త కోర్టు భవనాల కోసం ఫారెస్ట్ గ్రౌండ్ కేటాయించబడినప్పటికీ, అదనపు కోర్టును తర్వాత రద్దు చేశారని, ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం సరిపోతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.కేటాయించిన క్రీడా మైదానం గత 4 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉందని,ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర నివాసితుల ప్రయోజనం కోసం ఫారెస్ట్ గ్రౌండ్‌ను క్రీడా మైదానంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఇల్లందు పట్టణంలోని 8500 ఇండ్ల కు 76 జీవో ద్వారా ఇండ్ల పట్టాలని ఇప్పించాలని, జెకె 5 ఓసి ప్రాంతాన్ని మున్సిపాలిటీకి అప్పగించాలని మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు కోటగిరి రాజు, మునాఫ్, కొర్లపాటి కిరణ్, అరుణ్, జానీ, సదానందం,గోపి, తదితరులు పాల్గొన్నారు

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన

# గ్రామీణ స్వయం ఉపాధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లు రవి




**తొలి సమయం.. వనపర్తి జులై 17**
గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు నైపుణ్యాలు అందించేందుకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (%=ాజు×%) ను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గ్రామీణ యువతకు నైపుణ్యాలు అందించేందుకు రూరల్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ సంస్థల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం వచ్చేవారికి వేగంగా శిక్షణ కల్పించి ఉపాధి మార్గం చూపించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యువతకు నైపుణ్యవంతమైన శిక్షణలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు .యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి వారికి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. వనపర్తి లోని మొట్టమొదటి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నెలకొలుపుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సహకారంతోనే ఇంత వేగంగా ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఎల్డి ఎం శివకుమార్, సాయి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, శిక్షణ సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

## మంత్రి సీతక్కకు - ఐఎఫ్ టి యు వినతి




**తొలి సమయం, ఇల్లందు.జులై, 17.**
గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీసవేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు ఇల్లెందుకు వచ్చినటువంటి పంచాయతీరాజ్ శాఖ గౌరవ మంత్రివర్యులు సీతక్క కు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ%ు% మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి డి. ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీసవేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,ప్రతినెలా రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కుసారంగపాణి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్, సహాయకార్యదర్శి రామిశెట్టి నరసింహారావు, ఉపాధ్యక్షులు రామండ్ల మోహన్ రావు,ఎలక రాధాకృష్ణ,కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకునికి ఘనంగా ఆశ్రునివాళి





**తొలి సమయం పెబ్బేర్**
పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ విరాభిమానిగా తనకంటూ మండలంలో ప్రత్యేక ముద్ర వేసుకున్న కరుడు కట్టిన సీనియర్ నేత క్రి.శే. సుధాకర్ గౌడ్ బౌతిక ఖాయానికి పెబ్బేరు మండల నాయకులుకాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,చివరి శ్వాస వరకు పార్టీలో ఉండి పార్టీకి చేసిన సేవలు కొనియాడుతూ,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,పెబ్బేరు టౌన్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేష్,కంచిరావు పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గంధం రాముడు, మండలం సీనియర్ నాయకులు, బోరమోని రాములు యాదవ్, దయాకర్ రెడ్డి, తోకల సత్యానారాయణ,జైపాల్ రెడ్డి,నాగరాజు,సత్యా నారాయణ రెడ్డి,శ్యామ్ సుందర్ గౌడ్,సోమగౌడ్, కోటేశ్వర్ గౌడ్, సత్యన్న గౌడ్, భాస్కర్ గౌడ్, భరత్ గౌడ్,రాము, బాలారాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన నిధి కేంద్రాలు గ్రంధాలయాలు

## కూడా రాష్ట్రంలోనే మొట్ట మొదటి డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన ఎంపీ డా :మల్లురవి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు




**తొలి సమయం .. అనపర్తి జిల్లా 17**
ప్రతి వ్యక్తికి గ్రంథాలయాలు జ్ఞాన నిధి కేంద్రాలుగా ఉపయోగపడతాయని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు అన్నారుగురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని వారు ప్రారంభించారుమారుతున్న కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకునే రీతిలో ఈ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశారని ఇందులో చదవడంతోపాటు వినటం కూడా జరుగుతుం దన్నారుఈ ఆధునిక గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారుకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్ల చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాయకల్ప్ అవార్డుల్లో మహబూబాబాద్ అదుర్స్

**బెస్ట్ ఆరోగ్య కేంద్రం గా కోమట్లగూడెం, 2లక్షల నగదు బహుమతి**

**జిల్లాలో ప్రతిభను కనపరిచిన మరికొన్ని మండలాలు**

**తొలి సమయం మహబూబాబాద్, జూలై.17:**
ప్రజారోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత, అంటువ్యాధుల నియంత్రణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కాయకల్ప్ అవార్డుల్లో మహబూబాబాద్ జిల్లాలోని కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బెస్ట్ ఆరోగ్య కేంద్రంగా ఎంపికై 2 లక్షల నగదు బహుమతి గెలుపొందగా, మరిపెడ కురవి కొత్తగూడ కేసముద్రం ఇనుగుర్తి దంతాలపల్లి మల్యాల నెల్లికుదురు బలపాల ఆరోగ్య సంస్థలు మరోసారి ప్రతిభ కనబరిచి ప్రోత్సాహక బహుమతులను గెలుపొంది గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిపెట్టాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేడు తెలిపారు. ఇక ఆయుష్మాన్ ఆరోగ్య మంత్రి వాళ్ళ విషయాలకు వస్తే పర్వతగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ బెస్ట్ గా ఎన్నిక కావడం జరిగింది అంతేకాకుండా పెద్ద ముప్పారం బయ్యారం%×××% ఆరోగ్య మందిరాలు %×, ××% రన్నర్ అప్ గా నిలిచాయి. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సీలు), సబ్ సెంటర్లు (ఎస్సీలు) సంరక్షణ నాణ్యతను మెరుగుపర్చడం, పరిశుభ్రత ప్రమాణాలను నిర్ధారించడం, రోగి స్నేహపూర్వక సేవలను అందించడంలో అసాధారణ నిబద్ధతను ప్రదర్శించాయి. వారి విజయాలు ఆరోగ్య సిబ్బంది యొక్క అవిశ్రాంత అంకితభావాన్ని మరియు స్థానిక పరిపాలన యొక్క మద్దతును ప్రతిబింబిస్తాయి. అవార్డు పొందిన అన్ని ఆరోగ్య కేంద్రాలకు డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "పీహెచ్సీ/ ఎస్సీ స్థాయిలో ప్రతిష్ఠాత్మక కాయకల్ప అవార్డులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. మీ సమిష్టి కృషి, పరిశుభ్రత పట్ల నిబద్ధత మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ నిజంగా ఒక బెంచ్ మార్క్ ను సెట్ చేశాయి. మీరందరూ భవిష్యత్ ప్రయత్నాల్లో విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని ఆయన పేర్కొన్నారు

## నేషనల్ జియోస్పేషియల' రెండు అవార్డులు అందుకున్న
# భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 17**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా, జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, IAS ఈ రోజు IIT బాంబేలో నిర్వహించిన 'ఓపెన్ సోర్స్ GIS డే'లో 'నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' మరియు ఓపెన్ సోర్స్ GIS కోహార్ట్ అవార్డు' లను అందుకున్నారు. ఈ అవార్డులను ISRO మాజీ చైర్మన్ శ్రీ ఏ.ఎస్. కిరణ్ కుమార్ ప్రదానం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుని, జియోస్పేషియల్ టెక్నాలజీ నిపుణులతో కలిసి భారతదేశంలో నిర్వహించిన మొట్టమొదటి 'ఓపెన్ సోర్స్ GIS సదస్సు' నిర్వహణకు గాను, అలాగే జిల్లాలోని వివిధ సమస్యలకు సంబంధించి ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ టెక్నాలజీ ద్వారా జిల్లా విద్యార్థులు, అధికారులు భాగస్వాములుగా పాల్గొని, మన జిల్లా సమస్యలను లోకల్ స్థాయిలో పరిష్కరించే విధంగా కృషి చేసినందుకు ఈ రెండు అవార్డులు లభించాయి. జిల్లా స్థాయిలో GIS ఆధారిత వ్యవస్థలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారంలో జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పినందుకు ఈ గుర్తింపు లభించింది. గోదావరి వరదల సమయంలో ఫ్లడ్ ప్రిడిక్షన్, గ్రామీణ స్థాయిలో GIS స్కిల్లింగ్, విభిన్న శాఖల డేటాను భౌగోళిక సమాచారంతో అనుసంధానం చేసి నిర్ణయాలు తీసుకునే విధానాలను జిల్లా యంత్రాంగం ముందుండి అమలు చేసింది. భారతదేశంలో మొట్టమొదటి "ఓపెన్ సోర్స్ GIS కోహార్ట్" ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసి, IIT Bombay FOSSEE GIS సహకారంతో QGIS వినియోగాన్ని గ్రామీణ సమస్యల పరిష్కారానికి ప్రాక్టికల్‌గా నేర్పడంలో జిల్లా నేతృత్వం వహించింది. గోదావరి వరదల ముందు ముంపు గ్రామాల గుర్తింపు, PHC పరిధిలో విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ, పత్తి రైతులను మునగ సాగు వైపు మారుస్తూ రైతులను స్వయం సమృద్ధి వైపు నడిపించే ప్రయత్నాలు జిల్లాలో కొనసాగుతున్నాయి.

**అవార్డు అందుకున్న సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ :**
"భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా తెలంగాణలో అతిపెద్ద జిల్లా, 37% గిరిజన జనాభాతో విస్తరించిన జిల్లా. గిరిజనుల విలువైన సంస్కృతి కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే మార్గాన్ని చూపిస్తోంది. GIS సాయంతో పత్తి, మొక్కజొన్న పొలాలను మ్యాప్ చేసి, రైతులను మునగ సాగు వైపు మళ్లించే ప్రయత్నం మొదలుపెట్టాము. ఇది రైతులను ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడుతోంది. అలాగే, మేకల పెంపకం, మేకపాల ఉత్పత్తి పెంపుదలపై GIS ఆధారంగా పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ వేదిక ద్వారా IIT Bombay సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లాకు తీసుకువచ్చి, రైతులు, విద్యార్థులు, అధికారులు అందరికీ ఉపయోగపడేలా చేస్తున్నాము. విద్యార్థులు IIT Bombay సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం, పట్టణాభివృద్ధి, కమ్యూనికేషన్ విస్తరణలో దృష్టి పెట్టి ఉత్పాదకతను పెంచి జిల్లాకు ఆర్థిక వృద్ధిని తీసుకురాగలరని నమ్మకం ఉంది. ఈ సందర్భంలో IIT Bombay నిపుణులు, శాస్త్రవేత్తలు, వివిధ సంస్థలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆహ్వానిస్తున్నాను. అన్ని విభాగాలను అనుసంధానించి అభివృద్ధి దిశగా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాను."

**జిల్లాకు గర్వకారణం:**
ఈ రెండు అవార్డులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులందరికీ గర్వకారణమని, GIS ఆధారిత కార్యక్రమంలో కృషి చేసిన HPHF బృందానికి, Aspirational Block Fellow నవనీతకు జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, IAS అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధి దిశగా GIS ఆధారిత వ్యవస్థలను మరింత సమర్థవంతంగా విస్తరించేందుకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా వాటిని అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది" అని పేర్కొన్నారు .FOSSEE (GIS), IIT Bombay, విద్యాశాఖ, భారత ప్రభుత్వం NMEICT ఆధ్వర్యంలో నిర్వహించిన 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02)' లో ఈ రెండు అవార్డులు లభించాయి. ఇవి 'నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022' మరియు 'ఇండియన్ స్పేస్ పాలసీ 2023' కు అనుగుణంగా జియోస్పేషియల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గుర్తింపుగా నిలుస్తాయి

# ప్రభుత్వ పాలనలో మహిళలకు గౌరవం

**పేద ప్రజలకు భరోసా - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**- ఇందిరా మహిళా శక్తి - తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసానికి అర్థం.**

**మంత్రి ధనసరి అనసూయ.**

**తొలి సమయం, ఇల్లందు. జూలై, 17.**
4.85 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ,ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ ( సీతక్క), భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని బయ్యారం, కామేపల్లి మరియు గార్ల మండలాల పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు ప్రభుత్వం మహిళల ఉన్నతికి ఇస్తున్న ప్రోత్సాహకాలను గురించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన వివరించారు.




**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ**
ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల్లో చూపే ప్రభుత్వం. పేదలకు అండగా నిలబడే ఇందిరమ్మ పాలన ఇప్పుడు తిరిగి ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకుంది, అని తెలిపార గత పాలకులు పావల వడ్డీ పథకాన్ని రద్దు చేసి, మహిళలకు ఆర్థికంగా కుదేలయ్యేలా చేశారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం గత 18 నెలల్లో 856 కోట్ల వడ్డీ మాఫీ చేసి లక్షలాది మహిళలను తిరిగి భరోసా కలిగే స్థితికి తీసుకొచ్చిందని వివరించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'కోటి మందిని కోటీశ్వరులుగా చేయాలి' అనే ఆలోచన కేవలం హామీ కాదు %-% అది కార్యరూపం దాలుస్తోందని చెప్పారు. "మన ప్రభుత్వం తొలి 24 గంటల్లోనే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పించింది. నెలకు సగటున ప్రతి మహిళ రూ.2500%-%4000 ఆదా చేసుకునే స్థితి ఏర్పడింది. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు మెరుగైన వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 5 లక్షల గృహనిర్మాణ సహాయం వంటి పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయి, అని మంత్రి వివరించారు. అలాగే రైతుల పట్ల ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని, రైతుబంధు, పంట పెట్టుబడి సాయం, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజుల్లో 9 వేల కోట్ల నిధుల జమ వంటి చర్యల ద్వారా రైతుల ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపారు. నూతనంగా 60 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు త్వరలోనే మరో 40 వేల నియామకాలు చేపట్టనున్నట్టు తెలిపారు.ళ్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మంది అర్హులకు రూ.5 లక్షల మంజూరు జరిగిందని, కేవలం ఇల్లందు నియోజకవర్గానికే రూ.240 కోట్లు కేటాయించామని, ప్రతి సోమవారం ఫౌండేషన్ నుండి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వం నిఖార్సైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. ప్రభుత్వం పేదలవాటిది. ఇందిరమ్మ పేరు చెప్పగలిగే ప్రభుత్వం. మేము ఇచ్చిన నెరవేర్చే ప్రభుత్వం. మహిళలకు గౌరవం, రైతుకు మద్దతు, యువతకు అవకాశాలు ఇవే మన పాలనకు గుర్తింపులు, అని మంత్రి స్పష్టం చేశారు.

**మంత్రి సీతక్క మాట్లాడుతూ**
మహిళల ఆర్థిక అభివృద్ధి సమాజ అభివృద్ధికి నిజమైన బలమని పేర్కొన్నారు. ఈ సృష్టికి మూలం అమ్మ. మహిళ లేకుండా ఒక్క ఇల్లు సుఖంగా ఉండదు, ఒక్క ఊరు ఆనందంగా ఉండదు. అందుకే మహిళను గౌరవించాలి, నిలబెట్టాలి. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రారంభించిన 'ఇందిర మహిళ శక్తి' పథకం తెలంగాణ మహిళలకు ఆర్థికంగా స్వావలంబనను అందించడానికి ఒక మార్గదర్శకంగా నిలుస్తోందని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా వడ్డీ లేకుండా మంజూరవుతున్న రుణాలు, మహిళా సంఘాల ప్రోత్సాహంతో ఎంతోమంది మహిళలు తమ జీవితాల్లో వెలుగు చూస్తున్నారని వివరించారు. ఒకప్పుడు బట్టలు కొనేందికైనా వడ్డీకి డబ్బులు తెచ్చుకునే పరిస్థితుల్లో ఉన్న మన మహిళలు, నేడు స్వయం ఉపాధిలో రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకూ సంపాదిస్తున్న పరిస్థితి వచ్చింది. ఇది ఒక పెద్ద మార్పు, అని ఆమె అన్నారు .సమాజంలో మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తేనే ఆమెను నిజమైన స్వతంత్ర భారత నాగరికురాలిగా పరిగణించవచ్చని సీతక్క వ్యాఖ్యానించారు. మహిళలకు చెందిన సంఘాలు ఈ మార్పుకు మూలస్తంభాలుగా నిలుస్తున్నాయని, వాటిని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. సభ్యురాలిగా ఉన్న మహిళ మరణించిన సందర్భంలో, ఆమె కుటుంబంపై భారం పడకుండా లోన్ బీమా ద్వారా రుణాన్ని మాఫీ చేసేలా ఏర్పాటు చేయడం వల్ల వేల కుటుంబాలకు భరోసా కలుగుతోంది అని ఆమె వివరించారు. గతంలో సభ్యత్వ పరిమితి 18-60 వయస్సుతో ఉండేదని, కానీ ఇప్పుడైతే 60 ఏళ్లు దాటిన వారినీ మహిళా సంఘాల్లో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వంలో 15-65 సంవత్సరాలు ఉన్న వారికి మహిళా సంఘాల్లో సభ్యత్వం కొరకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. యువతుల్ని చిన్నప్పటి నుంచే సంఘాల్లో భాగస్వాములుగా చేసేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. "ప్రతి మహిళా సంఘం ఒక అక్కలా, ఒక అమ్మలా ఉండాలి అని, ఒంటరి మహిళలకు అండగా మహిళా సంఘాలు ఉండాలన్నారు. భద్రాచలం మహిళలు తయారుచేసిన రాగిలడ్డు ప్రధానమంత్రికి నచ్చడం, ఆయన పొగడడం రాష్ట్రానికి గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఆదివాసీ మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత చీరలు దుబాయ్ నుంచి కాదు, బొంబాయ్ నుంచి కాదు %-% మన సొంత మహిళలు చేతి కార్మికతతో నేసినవి. వాటి పంపిణీ కార్యక్రమాలు త్వరలోనే చేపడతామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల్లోనే ఉచిత బస్సు సదుపాయం కల్పించడం మాత్రమే కాకుండా, బస్సులకు ఓనర్లను మహిళలుగా చేర్చి, ఓనర్లకు అద్దె డబ్బులు ఇవ్వడం, వందల కోట్ల రూపాయల రుణాలపై వడ్డీని ప్రభుత్వం భరించడం, ఇవన్నీ మహిళలను ఆర్థికంగా ముందుకు నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి మహిళ కోటీశ్వరిగా మారాలని, ఆమె కుటుంబం సంతోషంగా ఉండాలని, పిల్లలు బాగా చదివి ఎదగాలని, మీ అందరి శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోంది. మీరు సొంతగా సంపాదించి, అభిమానం గా బతకాలి. ఇదే సీఎం రేవంత్ రెడ్డి కల, ఇదే మా సంకల్పం" అని మంత్రి అన్నారు.

**ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ**
మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే కాకుండా వారిని సమాజాభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తుందన్నారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గ పరిధిలో బ్యాంకు లింకేజి 346 స్వయం సహాయక సంఘాలకు - రూ.28.75 కోట్లు పంపిణి. వడ్డీలేని రుణాలు:- 5995 స్వయం సహాయక సంఘాలకు -రూ.4.85 కోట్లు పంపిణి.
లోన్ భీమా మరియు ప్రమాద భీమా :- 21 మంది సభ్యులకు - రూ.19,84,317/-పంపిణి. మహాలక్ష్మి పథకం:- 5 మండలాలలో బస్సులకు రూ.3,47,340/- పంపిణి. (ఒక నెలకు EMI రూ.69,468/- చొప్పున) లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, మహబూబాబాద్ డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఇల్లందు ఎంపీడీవో ధన్ సింగ్ డిఎస్ఓ రుక్మిణి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనినా, తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# చైల్డ్ ప్రొటక్షన్ ఫోరం దంతాలపల్లిమండల అధ్యక్షుడుగా సేను రాజేష్

## బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయం - సామాజిక విద్యావేత్త సేను రాజేష్



**తొలి సమయందంతాలపల్లి,జూలై 17**
దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటక్షన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డోనికన కుమారస్వామి ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షునిగా సేను రాజేష్ నియామకం చేస్తున్నట్లు ప్రకటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాలలు ఎదిగే వయసులో తల్లి దండ్రులు గాని,కుటుంబ సభ్యులు గాని,తోటి మిత్రులు, సహచరులు గాని,పరిసర సమాజ సభ్యులు ఎంతో సంయమనంతో, క్రమశిక్షణతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ అనుకరిస్తూ, అనుసరిస్తూ పెరుగు తాయని ,అలాంటి సమయాల్లో, సంద ర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన ఆలోచనలతో గొప్ప వ్యక్తిత్వం గల బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని, అందుకు మనమందరం మన వంతుగా పూర్తి సహాయ సహకారాలను చిత్తశుద్ధితో అందించాలని ఆయన కోరారు. పోలీసు స్టేషన్ శాఖ సాయి కృష్ణ, శ్రీనివాస్, విద్యార్థి,నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ స్టేట్ లీడర్ మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షణ కోసం ఫోరంకు మా తరఫున పూర్తి సహకారం ఉంటుందని, బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు, దుర్ఘటనలు, అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష పడేటట్లు చూడాల్సివస్తుందని, కాబట్టి అలాంటి ఆలోచనలు చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసలుకోవాలని హెచ్చరించారు.చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, భారత రాజ్యాంగం ఆ బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి అన్నారు. 14సం.ల లోపు పిల్లలందరూ స్కూల్లల్లో చదువుకుంటూ ఉండాలని అలా కాకుండా వేరే ఎక్కడో ఒకచోట ఏదో ఒక పని చేసుకుంటూ ఉండకూడదని ఆయన చెప్పారు. అలాంటి పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే, పనిలో పెట్టుకున్న వారితో పాటుగా పెట్టించిన వారు కూడా శిక్షార్హులేనని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,ఆర్ఐ రాజు,మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగం పెంచాలి

**- మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను తనిఖీ చేయాలి**

**- జిల్లా కలెక్టరేట్ అండ్ మేజెస్టేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 17 :**
గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగం పెంచాలని ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇప్పటికే మంజూరు అయిన లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి నిర్మాణం దశలవారీగా బిల్లులు మంజూరు చేయుటకు సంబం ధిత సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను తనిఖీ చేయాలని అవసరం ఉన్నచోట తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు,స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళల ఇందిరమ్మ లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకరించాలని సూచించారు ,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు,

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**తొలి సమయం వరంగల్ జూలై 17**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి పారదర్శకంగా న్యాయం అందించాలనే లక్ష్యంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు.కాజీపేట పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీలను ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం సాయుధ పోలీసులు గౌరవ వందనం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ పరేడ్‌ను సమీక్షించి, కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు.తరువాత కమిషనర్ సీపీ, స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సమీక్షించి, అక్కడి సిబ్బందితో చర్చించారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుత దర్యాప్తు లో ఉన్న కేసులపై సమగ్రమైన తనిఖీలు జరిపారు. రౌడీషీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీలు, మిస్సింగ్ కేసులు, ఆస్తి నేరాలకు సంబంధించిన రికార్డులను సవివరంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా సిబ్బంది ఎదుర్కొంటున్న శాఖపరమైన సమస్యలను తెలుసుకొని, అవసరమైన మార్గనిర్దేశం చేశారు.కమిషనర్ మాట్లాడుతూ: 'పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగిం చాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీగా, నిబద ్ధతతో పనిచేయాలి. ప్రజల ఫిర్యాదులపై మర్యాద పూర్వకంగా స్పందించి, వేగంగా పరిష్కరించాల్సిన



బాధ్యత మనపై ఉంది," అని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎస్ఐలు నవీన్ కుమార్,లవణ్‌కుమార్,శివ పాల్గొన్నారు.

# కాయకల్ప అవార్డుకు వరంగల్ జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాల ఎంపిక



**తొలి సమయం వరంగల్ జూలై 17**
జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో ముందుంటున్న వరంగల్ జిల్లా పలు ఆరోగ్య కేంద్రాలు కాయకల్ప అవార్డు 2024%-%2025 సంవత్సరానికి ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేర్కొన్నారు. కలెక్టర్ సూచనల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కేంద్రాలు శు భ్రత, పారదర్శకత, మెరుగైన సేవలలతో పనిచేస్తూ గుర్తింపు పొందాయి.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, "ఇంక్వాస్ సంస్థ పరిశీలన అనంతరం ఈ ఎంపిక జరిగినది. కేంద్రాల సిబ్బందికి మా అభినందనలు. ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆశిస్తున్నాం" అని అన్నారు.కాయకల్ప అవార్డుకు ఎంపికైన ఆరోగ్య కేంద్రాలు:ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs): %గీసుకొండ,పర్వతగిరి, సంగెం ,నెక్కొండ,నల్లబెల్లి, మేడపల్లి, కేశవాపూర్,అలంకానిపేట,పైడిపల్లిపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHCsకీర్తినగర్,దేశాయిపేట,చింతల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు AHCs):నర్సంపేట 3,అశోక్ నగర్, 1,తిమ్మంపేట్, రెడ్లవాడ, ఇటికాలపల్లి,ధర్మవరం,అమీనాబాద్,కోనాపురం,తూర్పు తండా,గవిచర్లవైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలెక్టర్ మార్గదర్శకాన్ని అనుసరిస్తూ ప్రజలకు సేవలందించడంలో అపార శ్రద్ధ చూపుతున్నారని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సేవల లక్ష్యాన్ని కొనసాగించనున్నారు.

# కూరగాయల మార్కెట్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. మురళీ నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 17:**
పట్టణ కేంద్రంలో ఉన్న కూరగాయల,పండ్లు, మాంసాహారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.భూక్యాముర‌ళీ నాయక్ పట్టణ కేంద్రం లోని ఇంటిగ్రెటెడ్ కూర గాయాల మార్కెట్ ను పరిశీలించారు మహబూబాబాద్ నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ గారు అందుకు తగు చర్యలు చేపట్టారు.మహబూబాబాద్ దిన దినా భివృద్ధిచెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్వెజ్ మార్కెట్ అతి త్వరలో ప్రారంభించనున్నారని తెలియ జేశారుఆయా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో
# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నిత్యం శానిటేషన్ తో పాటు పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అజయ్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 17:**
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ చదువుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం పరిసరాలు , డైనింగ్ హాల్, స్టడీ రూమ్, మరుగుదొడ్లు, లను పరిశీలించారు,పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, వసతి గృహంలో పరిశుభ్రత పాటిస్తూ, నిత్యం శానిటేషన్ చెయ్యాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు,



# వికలాంగుల ఆశ్రమంలో బత్తిని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు




**తొలి సమయం వరంగల్ కాజిపేట్ జూలై 17**
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బత్తిని శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాజిపేట్ ఫాతిమా నగర్‌లోని మిషనరీస్ ఆఫ్ ద పూర్ %-% జాయ్ ఆఫ్ హౌస్ వికలాంగుల అనాధాశ్రమం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ మరియు జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందిశీనన్న స్వయంగా ఆశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వారి మధ్య ఉత్సాహాన్ని పంచుకున్నారు. అనంతరం ఆశ్రమ వాసులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ చర్య మానవతా విలువలకు అద్దం పడింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తమ్ముడి మధు, మానస, కొమురవెల్లి రమేష్, పసునూరి మనోహర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎడబోయిన ప్రభాకర్, నాగ మహేష్, గొర్రె మోహన్, వెంకటేష్, నూనె శీను, మల్లేష్, బచ్చా వాలా రాజు, అనిల్, సూరి, చిరు వ్యాపారులు, అభిమానులు తదితరులు పాల్గొని శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**జాన్ పాక వద్ద ఆర్‌యుబికు బదులు ఆర్‌ఓబి నిర్మించాలని కోరిన కలెక్టర్, కూడా చైర్మన్, వైస్ చైర్ పర్సన్**

**తొలి సమయం వరంగల్ జూలై 17**



సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను గురువారం కాజీపేటలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్పాయ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వరంగల్ లోని జాన్ పాక ఎల్ సి 63ఏ ను మూసి వేస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రక్క నుండి కుడా ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తున్నందున రైల్వే అండర్ బ్రిడ్జ్ కు బదులు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ లు రైల్వే జీఎంకు కోరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.వీరి వెంట కుడా పిఓ అజిత్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు ఘనంగా



**తొలి సమయం వరంగల్ జూలై 17**
హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థంగా స్థాపితమైన పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం మరియు ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జయప్రదంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ మరియు కొండా సురేఖ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, సేర్ఫ్ సీఈవో దివ్యా దేవరాజన్, దాన కిషోర్, కలెక్టర్లు హైమవతి, పమేలా సత్పతి, స్నేహ శబరిష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**స్టీల్ బ్యాంక్ లక్ష్యం:**
పరిసరాలను శుభ్రంగా ఉంచడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించడం, గ్రామీణ మహిళలకు ఆర్థికంగా చైతన్యం కలిగించడమే ఈ వినూత్న కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ క్రమంలో 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

**పంపిణీ వివరాలు:**
కోహెడ మండలంలోని 38 గ్రామైక్య సంఘాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ స్వయంగా స్టీల్ బ్యాంక్ కిట్లు పంపిణీ చేశారు.

**స్టీల్ బ్యాంక్‌లో ఉండే వస్తువులు:**
టిఫిన్ ప్లేట్లు,లంచ్ ప్లేట్లు,వాటర్‌టీ గ్లాసులు,కప్స్ డిష్‌లు, బకెట్లు,చెంచాలు,వంట గిన్నెలు తదితర సామాగ్రిఈ స్టీల్ బ్యాంక్‌లు పెళ్లిళ్లు, శుభకార్యాల్లో ఉపయోగించేందుకు సమర్థవంతంగా ఉండేలా రూపొందిం చబడ్డాయి. ఇది గ్రామీణ ప్రజలలో ప్లాస్టిక్ తగ్గింపుపై అవగాహన కలిగిస్తూ, సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేసే అడుగుగా వ్యవహరిస్తుంది

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో

# ప్రజా పాలన ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది



**తొలి సమయం వరంగల్ జూలై 17**
బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది పరకాల టౌన్ పరకాల, నడికూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిర మహిళ శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించుకుని చెక్కుల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజ కవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ , హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, వరంగల్, హనుమకొండ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ రుణాలలో 2024- 25 సంవత్సరానికి గాను నియోజ కవర్గంలోని పలు మండలాలకు రూ. 118 కోట్లు, 2025- 26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు , వడ్డీ లేని రుణాలలో 2024 -25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లెయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించిరూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఓట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారిని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తు న్నారని అన్నారు.అధికారులుగా, పైలెట్లుగా, వ్యోమగాములుగా.. ఇలా భిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని,మహిళలు ఏదైనా సాధించడానికి ఇదొక నిదర్శనం అన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చు కోవాల న్నారు. మహిళలు అంది వచ్చిన అవకా శాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు .మహిళల అభివృద్ధి ధ్యేయంగా ముం దుకెళ్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజ కవర్గంలోని మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ మహిళల అభివృద్ధి ధ్యేయంగా మహిళా డెయిరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో చేయడంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు కృషి మరువలేనిదన్నారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలని పెంపొందించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. కుట్టు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారని అన్నారు. మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 32 కోట్ల రూపాయలతో మహిళల భాగస్వామ్యంతో మహిళా డెయిరీ ని త్వరలో ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు , ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. 3238 మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు తమ సొంత కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా సాగుతున్న పాకాల మహిళా బ్యాంక్ మాదిరిగా రాబోయే రోజుల్లో ప్రతి మండలానికి ఒక మహిళా బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూసంగం మండ లానికి ఒక ఆర్టీసీ బస్సు రూ. 30 లక్షలతో మం జూరు చేయనైనదని , వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి మహిళా సంస్థలకు చేయూత నివ్వడమైనదని అన్నారు.గత సంవత్సరంలో ప్రారంభమైన ఇంద్ర మహిళా శక్తి పథకంలో జరిగిన అభివృద్ధిపై ఈరోజు మనము ఇందిర మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకోవడం జరుగు తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మెగా టెక్స్టైల్ పార్కు లో ఉపాధికై మహిళలకు కుట్టు శిక్షణ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపార ు.ముల్కనూర్ డైరీ ఫామ్ ఎలాగైతే అభివృద్ధి లో ఉందో అదే విధంగా ఎమ్మెల్యే గారి కృషితో పరకాల బ్రాండ్ మిల్క్ యూనిట్ ఏర్పాటు చేయుట కుదిశ నిర్దేశం జరుగుతుందని అన్నారు.పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం గుర్తించి పెట్రోల్ బంక్ ప్రారంభించి ఉన్నట్లయితే ఆదాయం సమకూరు తుందన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను కృతనిశ్చయంతో ముందుకు తీసుకపో వుటలో పునరంకితం అవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక పథ కాలను అమలు చేస్తుందన్నారు. పరకాల పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో మహిళా డైరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారం తో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సృజ నాత్మకంగా ఆలోచించి ఏదైనా ఒక యూనిట్ను ఎంచుకున్నట్లయితే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రోత్సాహంఅందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హను మకొండ , సెర్ఫ్ డైరెక్టర్ రజిని, డిఆర్డిఓ కౌసల్యాదేవి, శ్రీనివాస్, తాసిల్దార్ నాగరాజ్, అడిషనల్ డిఆర్డిఏ రేణుక సంబంధిత మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. సెర్ఫ్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుం దన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన 2483 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలతో కలుగుతున్న ప్రయోజనాల నుంచి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ , సెర్ఫ్ డైరెక్టర్ రజిని, డిఆర్డిఓ కౌసల్యాదేవి, శ్రీనివాస్, పరకాల తాసిల్దార్ , అడిషనల్ డిఆర్డిఏ రేణుక సంబంధిత మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



**తొలి సమయం వరంగల్ జూలై 17**
దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గారు ఈరోజు సికింద్రాబాద్ డివిజన్‌లోని కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులను స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ తనిఖీ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ భరతేష్ కుమార్ జైన్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఆయనతో పాటు ఉన్నారు.జనరల్ మేనేజర్ కాజీపేటలో జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాలను సవివరంగా పరిశీలించారు. సంబంధిత అధికారులు పనుల పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించగా, పనులను వేగవంతంగా పూర్తిచేయాలంటూ ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాల పర్యవేక్షణకు సంబంధించి సూపర్వైజర్లు, ఇంజినీరింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.తదుపరి ఆయన మీడియాతో మాట్లాడుతూ, దక్షిణ మధ్య రైల్వేలో జరుగుతున్న అభివృద్ధి ప్రణాళికలు, ప్రాజెక్టుల ప్రగతిపై వివరించారు. ప్రత్యేకంగా కాజీపేట యూనిట్‌పై ఫోకస్ చేస్తూ ఇది రాష్ట్రానికి కీలక పెట్టుబడి కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

**ఇతర ముఖ్య కార్యక్రమాలు:**
సికింద్రాబాద్ నుండి కాజీపేట వరకు రియర్ విండో తనిఖీ ద్వారా ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థలను సమీక్షించారు.యాదాద్రి, జనగాం స్టేషన్లు సందర్శించి అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని చూశారు.కాజీపేటలోని కాకతీయ రన్నింగ్ రూమ్‌ను తనిఖీ చేసి లోకో పైలెట్లతో ముఖాముఖి చర్చ జరిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక మొక్కను నాటారు.కాజీపేట స్టేషన్ పరిధిలో ప్రయాణీకుల సౌకర్యాలు, సర్క్యులేటింగ్ ఏరియా, సిబ్బంది లాబీ, రిలే గదులను సమీక్షించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన నియోజకవర్గ రైలు సదుపాయాల అభివృద్ధిపై విజ్ఞాపనం అందజేశారు. అదే విధంగా పలు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు కూడా తమ విజ్ఞాపనలు జీఎంకు సమర్పించారు.

## బిటీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ జూలై 17**
లింగాల ఘనపూర్ మండలం జీడికల్ నుండి జనగామ వరకు 8కోట్లతో నిర్మించనున్న బిటీ రోడ్డుకు మర్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అంతకుముందు జీడికల్ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనలు అందజేశారు. అలాగే అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువలోని 20%వా% కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే నవంబర్ లో జరిగే శ్రీరామ నవమి శ్రీ సీతా రాముల కల్యాణ మహొత్సవం వరకు జనగామ నుండి జీడికల్ వరకు బిటీ రోడ్డు పూర్తి చేసి రాముల వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని తెలిపారు. మూడు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలనీ సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రానున్న పది రోజులలో సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జీడికల్ గ్రామానికి 30లక్షల సిసి రోడ్లు, ఎస్సి కాలనిలో 40లక్షల సిసి రోడ్లు మంజూరు ఇచ్చానని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేసుకున్నామని, ఎంపీ గారి నిధులతో దేవాలయం వద్ద సిసి రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. రానున్న రోజులలో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ పాలక మండలి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన సిపిఐ (ఎం ఎల్)న్యూడమోక్రసీ నాయకులు

**కొమరారం, బొడు ని నూతన మండలం గా ప్రకటించి, ఇల్లందు ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలి,**

**సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఇల్లందు నియోజకవర్గ రైతులకి సాగు నీరు అందించాలి**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 17.**

కొమరారం, బొడ్ ని నూతన మండలం గా ఇల్లందుని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఇల్లందు నియోజకవర్గ రైతులకి సాగు నీరు అందించాలని కోరుకుంటూ ఇల్లందు కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కిసి పి ఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ నాయకుడు మధు జిల్లా నాయకులు ప్రసాద్ వినతి పత్రం అందించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నూతన మండలం గా ప్రకటించడం లో విఫలం అయింది అని, సీతారామ ప్రాజెక్ట్ ని కూడా డిజైన్ మార్చి ఇల్లందు కు నీరు ఇవ్వకుండా కుట్రలు చేసారని, ఇప్పటి ఈ ప్రభుత్వం అయినా న్యాయం చేయాలనీ ప్రభుత్వం ను, మంత్రి ని కోరారు.లేకుంటే ప్రజల తరుపున ఉద్యమం చేస్తామని తెలిపారు.

## రెండు కూటముల

# పోరు ఎవరికోసం !

దేశంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. ఇండియా కూటమి కూడా వేగంగా పావులు కదుపుతోంది. మోడీని గద్దె దించడమే లక్ష్యం అంటోంది. విపక్ష పార్టీల నేతలు, లెఫ్ట్ పార్టీల నాయకులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరైన భేటీ ప్రధాన లక్ష్యం మోడీని గద్దె దించమే. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను గతంలో ఏ విధంగా విఫలమయ్యామో..వాటిని ఎలా ఎదుర్కొంటామో కాంగ్రెస్ చెప్పడం లేదు. కాంగ్రెస్ గతంలో దశాబ్దాల కాలంపాటు దేశాన్ని పాలించింది. ఇప్పుడు కూటమిలో ఉన్న పలు ప్రాంతీయ పార్టీల నేతలు కూడా తమతమ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పదవులు వెలగబెడుతున్నవారే. కాశ్మీర్ మంటల్లో చలికాచుకున్న అబ్దుల్లాలు కూడా కూటమిలో చేరారు. సోనా ఘస్‌కే దేఖో.. అన్న చందంగా వీరి పాలనతీరును గతంలో చూశాం. ఇప్పుడూ చూస్తున్నాం. వీరంతా కూటమి కట్టి దేశాన్ని ఒరగబెడతారంటే నమ్మడమెలా? చైనా సరిహద్దుల గురించి మాట్లాడుతున్న రాహుల్, గతంలో చైనా ఆగడాలను అడ్డుకోలేక పోయింది కాంగ్రెస్ అన్నది మరచిపోయినట్టు ఉన్నారు. కాంగ్రెస్ పాలనలోనే సర్వ అవలక్షణాలు చోటు చేసుకున్నాయి. అందుకే కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడా పార్టీ గిలాగిలా కొట్టుకుంటోంది. సీనియర్లు ఒక్కొక్కరే జారుకుంటున్నా బింకం వదలలేదు. పదవులు అనుభవించిన నేతలే జారుకోవడం విశేషం. అలాగని జూనియర్లను లేదా యువతను ప్రోత్సహించే దిశగా పార్టీ చర్యలు తీసుకోవడం లేదు. మల్లికార్జున ఖర్గేను అధ్యక్షుడిని చేసినా పెద్దగా ప్రభావం కానరావడం లేదు. అలాగే కాంగ్రెస్ స్కంధా వారమంతా ఇండియా మీటింగ్‌కు ముందు నుంచే తదుపరి ప్రధాని రాహుల్ గాంధీ అంటూ ప్రకటనలు చేస్తున్నారు. హిమాచాల్,కర్నాటకల్లో గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొనడం సహజమే అయినా... అంత సీన్ ఉందా అన్నదే అనుమానం. రాహుల్‌కు దేశీ, అంతర్జాతీయ సంబంధాలపై అవగాహన లేదన్నది ఆయన వ్యాఖ్యలు, అనుసరిస్తున్న విధానాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. విదేశాల్లో ఏం మాట్లాడాలో కూడా తెలియని వెర్రితనం ఆయనలో ఉంది. దేశ ప్రతిష్టను దిగజార్చేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చైనా విషయంలోనూ ఇలాగే మాట్లాడుతున్నారు. పదేళ్ల యూపిఏ పాలనోల భాగస్వామిగా ఉంటూ దేశీయంగా మంచి నిర్ణయాలు తీసుకోవడంలో రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి ఇప్పుడు మోడీ బాధలు భరించలేని నేతలంతా ఇండియా కూటమిగా జతకట్టాయనడంలో సందేహం లేదు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దగా చొరవ చూపడం లేదు. విపక్షాలకు కూడా భరోసా కల్పించడం లేదు. కలసి పోరాడాలన్న ప్రతిపాదనలు ఎప్పటి నుంచో వచ్చినా సిద్దాంతపరంగా వాటిలో ఐక్యత మాత్రం కానరావడం లేదు. కెసిఆర్ ముక్త్ భిజెపి అంటూ ఇచ్చిన పిలుపు కూడా పనిచేయడం లేదు. ఎందుకంటే ఆయన కూడా ఇప్పుడు ఒంటరి పోరాటం చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఇండియా కూటమి కల ఫలిస్తుందా అన్న ఆశలు దరిదాపుల్లో కూడా లేవు. విపక్షాల్లో ఐక్యత అన్నది ఎండమావేనని దేశ చరిత్రను పరికిస్తే తెలుస్తుంది. అధికారం కోసం కలవడం..తరవాత తన్నుకోవడం...విడిపోవడం అన్నది భారతదేశ చరిత్ర నిత్యం చెబుతూనే ఉంది. ఇండియా కూటమిదంతా అవసరార్థం చేస్తున్న ప్రయత్నాలుగా చూడాలి. ఇప్పటికే కపిలి సిబల్ గులాం నబీ ఆజాద్ లాంటి వారు పార్టీని విడిచిపోయారు. వీరంతా పోతారని ఎప్పటినుంచో అనుకుంటు న్నదే. కాంగ్రెస్ పార్టీనుంచి దేశాన్ని విముక్తం చేయాలని మోడీ లక్ష్యాన్ని ప్రకటించారు. దానిని దెబ్బతీయ డానికి అంది వస్తున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. పోతున్న వారు తిన్నగా వెళ్లకుండా బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. రాహుల్ పై రాళ్లేస్తున్నారు. దీంతో రాహుల్ నాయకత్వంపై కాంగ్రెస్ పార్టీలో ఓ రకమైన నిరాశాభావం ఏర్పడింది. గులాంనబీ ఆజాద్ పోతూపోతూ రాహుల్ నాయకత్వంపై నాలుగు రాళ్లేశారు.

# హెచ్ఐవి అవగాహనలో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషించాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య - హనుమకొండలో అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం**




**తొలి సమయం వరంగల్ జూలై 17**

హెచ్ఐవి ఇన్ఫెక్షన్ల నియంత్రణలో ప్రజలకు అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు అంగన్వాడీ టీచర్లు కూడా ముందుండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్. ఏ. అప్పయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు అధ్యక్షత వహించగా, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జే. జయంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, యువత, గర్భిణీ స్త్రీలలో హెచ్ఐవి టెస్టులు తప్పనిసరి చేయడం, హై రిస్క్ గ్రూపులకు అవగాహన కల్పించడం కీలకమన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో సమాజాన్ని ప్రభావితం చేయగల అవకాశముందన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ, పోషణ, ఆరోగ్య కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెచ్ఐవి నియంత్రణలోనూ కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. VHND, సెక్టోరల్ మీటింగ్‌లలో ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.శిక్షణలో భాగంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మేనేజర్ స్వప్న మాధురి, ICTC సూపర్‌వైజర్ రామకృష్ణ, డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ తేజస్వి తదితరులు హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, పరీక్షలు, చికిత్సలు, అపోహల నివృత్తిపై ప్రెజెంటేషన్లు ఇచ్చారు .అంతేకాకుండా, AHTU ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ మానవ అక్రమ రవాణా, సెక్స్ ట్రాఫికింగ్, ఆర్గాన్ ట్రేడ్, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై సమాచారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో CDPOలు విశ్వజ, స్వాతి, DDM కమలాకర్, మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ICTC కౌన్సిలర్లు, మొబైల్ టెస్టింగ్ టీం, సంపూర్ణ సురక్ష కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

# ఐనవోలు మండలంలో రూ.17 కోట్లు ఖర్చుతో అభివృద్ధి పనుల ప్రారంభం

**తొలి సమయం వరంగల్ జూలై 17,**

ఐనవోలు మండల పరిధిలో భారీ స్థాయిలో రహదారి, వంతెన నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కలిసి మొత్తం రూ.17 కోట్ల 95 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా: ఒంటిమామిడిపల్లి నుండి కొండపర్తి వరకు రూ.6.71 కోట్లతో నిర్మించిన బిటుమిన్ రోడ్ఐనవోలు నుండి రాంనగర్ వరకు రూ.5.24 కోట్లతో నిర్మించిన మరో బిటి రోడ్ అదే మార్గంలో రూ.6 కోట్లతో నిర్మించిన 2 హై లెవెల్ బ్రిడ్జులుఅన్నిపనులూ ప్రారంభించబడ్డాయి. అనంతరం మల్లికార్జున గార్డెన్స్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, ఐనవోలు మండలంలోని 36 మంది లబ్ధిదారులకు రూ.36.04 లక్షల విలువైన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మరియు చైర్మన్ కలిసి అందజేశారు. కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మధుమతి, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగదీశ్వర్ రెడ్డి గతం అంతా చీకటి నేర చరిత్రే

**జగ దీశ్వర్ రెడ్డి స్తాయి మరిచి పొంగులేటి పై మాట్లాడడం సమంజసం కాదు**

**జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..**



**తొలి సమయం భద్రాద్రి కొత్త గూడెం జులై 17:**

జగదీశ్వర్ రెడ్డి స్థాయి మరచి మంత్రి పొంగులేటి పై అనుచితంగా మాట్లాడడం సమంజసం కాదని కాంగ్రెస్ శ్రేణులు నిప్పులు చేరిగారు, ఆయన గతం అంతా నేర చీకటి చరిత్రే అని ఎద్దేవా చేసారుతెలంగాణ ఉద్యమాన్ని అడ్డు పెట్టుకుని కోట్లు వెనకేసుకున్న జగదీష్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు పూర్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చికటి కార్తీక్ అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు వారు మాట్లాడుతు పొంగులేటి నల్గొండ జిల్లాలో ఆయన ఎలాంటి వారో అందరికి తెలుసునని అన్నారు బీఆర్ఎస్ హయాంలో అధికారాన్ని దుర్వినియోగం చేసిన జగదీశ్ రెడ్డి గతం అంతా నేరచరిత్ర అన్నారు గతంలో రబ్బర్ చెప్పులు, డొక్కుస్కూటర్‌పై తిరిగిన ఆయనకు లక్షల కోట్లు ఎలా సంపాదించాడో జగమెరిగిన సత్యమే అన్నారు. ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో అవసరాలు తీర్చుకున్న జగదీష్ రెడ్డి మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురించి అపరిపక్వ, అనుచిత మాటలు జగదీష్ రెడ్డి విజ్ఞత కు వదిలేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే, టెలికాం బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పీతాంబరం, మాజీ కౌన్సిలర్స్ తలుగు అనిల్, సుందరరాజు, పరమేష్ యాదవ్, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల మాజీ కున్సోత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాశ్, మాధవ్ రావు, బండ వెంకటేశ్వర్లు, గొల్ల శ్రీను, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైమావతి, వాణి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల సత్యనారాయణ రెడ్డి, తాటి పవన్, గులాం మతిన్, రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, సాయిప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల తర్వాతే ప్రమోషన్లు ఇవ్వాలి : టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య

**తొలి సమయం కొత్తగూడ జూలై 17**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) కొత్తగూడ మండల శాఖ సబ్ కమిటీ సమావేశం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు తీగల రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్ ప్రక్రియను మొదట బదిలీలు పూర్తయ్యిన తర్వాతనే అమలుచేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 12 జిల్లాల్లో పూర్వప్రాథమిక పాఠశాలలు ప్రారంభించినట్లు ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు మార్గదర్శకాలు విడుదల కాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. అదేవిధంగా, PRC గడువు ముగిసి రెండు సంవత్సరాలు అయినా కూడా కొత్త PRCని ప్రకటించకుండా ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం ఆడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు ఏమయ్యాయో అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.త్వరలో ప్రభుత్వం స్పందించి PRCపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గంగారం మండల బాధ్యులు పెనుక. వీరస్వామి, ఉపాధ్యాయులు ఇర్ప. కీర్తిప్రియ, యాదగిరి, భరత్, రేణేశ్వర్, సూర్యనారాయణ, సిద్ధబోయిన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101